***"53 % of the children are being subjected to sexual abuse in India"*** – A report on Child Sexual Abuse by Ministry of Women and Child Development, 2007.

# Let`s Raise our Voice against

# Child Sexual Abuse

**Padala Charitable Trust (PCT) has been creating awareness on Child Sexual Abuse (CSA) through various programmes. Here are a couple of them...**

## Awareness Workshop on CSA

**Saturday, 9th November 2019 (2 PM- 5 PM)**
**Venue: Sri Prakash Synergy School, Peddapuram**




In this programme, various stakeholders and officials participate and discuss the issue of CSA and solutions to tackle with it. Prizes for the state level **essay writing competition** held on the same topic, will also be awarded at this event.

## Awareness Rally on CSA

**Monday, 11th November 2019 (7 AM- 9 AM)**
**Place: Kakinada (APSP to Bhanugudi)**




A long march in the heart of the Kakinada city to create awareness on CSA among common people.

## Jointly Organized by

| Padala Charitable Trust | Padma Pujitha Foundation | Sri Prakash Synergy Schools | Malireddy Charitable Trust | Kriya Society |
|---|---|---|---|---|

Contact Us To Support the Cause : 76800 83399; 73311 23064 ; pctonlineinfo@gmail.com

# Padala Chaaritable Trust

*Regd.No: 0413/4/26/2003*

**An 80G Tax Exempted & FCRA Registered Organization**

## పడాల చారిటబుల్ ట్రస్ట్ (PCT) కార్యక్రమాలు:

1) ***స్కాలర్షిప్స్ :*** ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉన్నత విద్య కొరకు PCT స్కాలర్షిప్స్ అందజేస్తుంది. ఇప్పటివరకు సంస్థ మొత్తం 812 మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వటం జరిగింది. స్కాలర్షిప్స్ కోసం ప్రతి ఏటా మే 31 తేది లోగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

2) ***ప్రాజెక్ట్ స్వేచ్ఛ – మౌనాన్ని వీడండి :*** ఋతుచక్ర సంబంధిత ఆరోగ్య సమస్యలు , పరిష్కారాల పై ప్రభుత్వ పాఠశాల లోని ఆడపిల్లలకు అవగాహన కల్పించి, వారిలోనూ వారి కుటుంబంలోనూ ఋతుచక్ర సంబంధిత మూఢనమ్మకాలను తొలగించటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. స్వేచ్ఛ కార్యక్రమంలో లో భాగంగా పిల్లల పై లైంగిక వేధింపులు అనే సమస్య మీద విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

3) ***ప్రాజెక్ట్ వారధి:*** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే, తల్లి గానీ తండ్రి గానీ లేక ఇద్దరూ లేని 11 నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలను దత్తత తీసుకుని వారి చదువుకు, ఆరోగ్యానికి కావాల్సిన అన్ని సౌకర్యాలను సంస్థ అందిస్తుంది. ప్రస్తుతం 80 స్కూల్స్ నుండి 700 మంది విద్యార్థులు ప్రాజెక్ట్ వారధి లో భాగంగా ఉన్నారు.

4) ***ప్రాజెక్ట్ సేతు – మీ కలల వారధి:*** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పదవ తరగతి తరువాత ఉండే విద్య మరియు ఉపాధి అవకాశాలకు సంబంధించిన పూర్తి కెరీర్ గైడెన్స్ ను అందిచటం జరుగుతుంది.

5) ***విద్యార్థి సాధికారతా శిక్షణ (Student Empowerment Training- SET) :*** ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నిర్దేశించిన 10 అతిముఖ్యమైన జీవన నైపుణ్యాల గురించి విద్యార్థులకు ఆడియో విజువల్స్, కథల ద్వారా , నిజ జీవిత విజయ గాథల ద్వారా వారిలో స్ఫూర్తి నింపి వారిని విజయం వైపు నడిపించే ప్రయత్నమే ఈ SET.

ఇవే కాకుండా సమాజ హితం కోసం PCT మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. వాటి గురించిన పూర్తి సమాచారం కొరకు మా Blog, Website, Facebook Page, Youtube Channels ను సందర్శించగలరు.


Mobile : 76800 83399; 73311 23064

EMail: pctonlineinfo@gmail.com

Website: www.padalacharitabletrust.org

Blog: https://pct4education.blogspot.com/

FB: www.facebook.com/padalacharitabletrust/

Youtube Channel: Padala Charitable Trust PCT

# Padala Charitable Trust (PCT)

80G Certified | FCRA - 010170337 | NITI Aayog ID - AP/2018/0189057

## Voice Against Child Sexual Abuse

### పిల్లలపై లైంగిక వేధింపులు లేదా Child Sexual Abuse అంటే ఏమిటి?

లైంగికంగా తమను తాము ఉత్తేజపరచుకోవడం కోసం, పెద్దవాళ్ళు పిల్లల్ని ఇబ్బంది పెట్టేలా తాకడాన్ని, పిల్లలపై సెక్సువల్ గా దాడి చేయడాన్ని **పిల్లలపై లైంగిక వేధింపులు లేదా Child Sexual Abuse** లేదా సంక్షిప్తంగా CSA అంటారు. పిల్లలను ఇబ్బంది పెట్టేలా నడుమునూ, ఛాతీనీ, పెదాలనూ, వారి ప్రైవేట్ పార్ట్స్ నీ తాకడం, వారికి అశ్లీల చిత్రాలు చూపించడం, వారి బట్టలు విప్పి ఫోటోలు తీయడం, తమ ప్రైవేట్ పార్ట్స్ ని పిల్లలకు చూపించడం, వాటిని తాకమనడం, sexual intercourse(rape) కి ప్రయత్నించడం వీటిలో ఏది చేసినా CSA నే అవుతుంది.

### చిన్నపిల్లలు ఇబ్బంది పడకపోతే, వారి ప్రైవేట్ పార్ట్స్ ని తాకడాన్ని, లేదా ఇంకేదైనా చేయడానికి పిల్లలు సమ్మతి (consent) ని తెలియజేస్తే, అప్పుడు CSA కాదా?

UNICEF దీని గురించి ఒక క్లారిటీ ఇచ్చింది. **సమ్మతి (consent)** తెలియజేయగల మానసిక పరిణితి లేని పిల్లలతో చేసే ప్రతీ లైంగిక చర్యనూ CSA గానే చూడాలి. పిల్లల consent తీసుకున్నా, తీసుకోకపోయినా కూడా.

### CSA గురించి ఎందుకు చర్చించాలి? ఈ విషయాన్ని పట్టించుకోకపోతే, పిల్లలపై దాడులు జరిగితే ఏమవుతుంది?

చిన్నపిల్లలపై జరిగే ఈ లైంగిక దాడులు యొక్క దుష్ప్రభావం ఆరోజు తో సమసిపోదు. చాలా సంవత్సరాల పాటు ఉంటుంది. కొందరిలో అయితే ఆ బాధ జీవితాంతం వెంటాడుతుంటుంది. పెద్దయ్యాక వారి రిలేషన్ షిప్స్, వారి లైంగిక జీవితం ఈ సంఘటనల వల్ల విపరీతంగా ప్రభావితమవుతాయి. అందుకే CSA గురించి మాట్లాడుకోవడం, వాటిని జరగకుండా ఆపడం చాలా అవసరం.

### అసలు Child sexual abuse కి గురయ్యే పిల్లల శాతం ఎంత?

5 శాతం? 10 శాతం? 20 శాతం?




భారత ప్రభుత్వ సంస్థ అయిన **Ministry of women and child development 2007** సంవత్సరంలో Child Sexual Abuse (CSA) గురించి పరిశోధించడం కోసం, 13 రాష్ట్రాల్లోని పన్నెండు వేల ఐదు వందలు మంది పిల్లల్ని ఇంటర్వ్యూలు చేసి, రిపోర్ట్ తయారుచేసి, ప్రభుత్వానికి, **UNICEF** కీ సమర్పించింది. చాలా విస్తృతమైన ప్రశ్నలతో చాలా లోతైన పరిశోధన చేశారు. అప్పటి వరకూ అంతర్లీనంగా ఉండి, ఈ పరిశోధన ద్వారా బయటకు వచ్చిన నిజాల్ని చూస్తే, మనుషులుగా మనమంతా సిగ్గుపడాలి. ఇవన్నీ వేరే గ్రహంలోనే వేరే దేశంలోనో జరగలేదు. మన దేశంలో జరిగినవే.

**నూటికి 53 శాతం పిల్లలు లైంగిక వేదింపులకు గురవుతున్నారు. అలా CSA గురయ్యేవారిలో 53 శాతం మంది మగపిల్లలయితే, 47% అమ్మాయిలు. వీరిలో 20.9% తీవ్రమైన వేధింపులకు గురవుతూ ఉన్నారని, పిల్లల ఇంటర్వ్యూలలో తెలిసింది.**

### సంఘం అంటే భయం ఉన్నవాళ్లు, మానసిక ఆరోగ్యం సరిగా ఉన్న సాధారణ మనుషులు ఎందుకు ఇలా చేయగలుగుతున్నారు?

ఎందుకంటే, ఈ విషయం గురించి ఎవరు వాళ్లను ప్రశ్నించరని, పిల్లల మాటలను ఎవరూ పట్టించుకోరనే ధీమా. CSA లో కూడా సెక్స్ అనే

పదం ఉంది కాబట్టి, సెక్స్ రిలేటెడ్ టాపిక్స్ గురించి మాట్లాడటం టాబూ కాబట్టి, సొసైటీ సైలెంట్ గా ఉంటుందని దాడి చేసేవారికి తెలుసు. రేప్ జరిగినా, పిల్లలపై లైంగిక నేరాలు జరిగినా సంఘం బాధితులనే బ్లేమ్ చేస్తోందని, అలా నిందిస్తూ దాటి చేసినవారికి సపోర్ట్ చేస్తుందని కూడా తెలుసు. అందుకే అంత ఎక్కువ సంఖ్యలో లైంగిక నేరాలు జరుగుతూ ఉన్నాయి.

## మనం ఏం చేయగలం?




- పిల్లల రక్షణను పట్టించుకోని ఈ విష సంస్కృతిని అంతమొందించాలి. తమతో ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే, నా పేరెంట్స్ నాకు రక్షణగా ఉంటారని, నాకు సపోర్ట్ గా ఉంటారని భావించి, మీ మీద నమ్మకంతో, మీ దగ్గరికి వచ్చి *"ఆ అంకుల్ (లేదా బాబాయ్ లేదా తాతయ్య) ప్రవర్తన నాకు నచ్చలేదు. నేను వెళ్లను"* అని మీతో చెప్పుకున్నప్పుడు, *"తప్పు! అంకుల్ గురించి అలా అనకూడదు, బాబాయ్ గురించి అలా అనకూడదు, తాతయ్య గురించి అలా మాట్లాడకూడదు. ఏదో ప్రేమతో చనువు తీసుకున్నాడే తప్పించి, తప్పుగా అర్థం చేసుకోకూడదు"* అంటూ పిల్లల గొంతు నొక్కేసే ఇన్సెక్యూర్ పేరెంటింగ్ పూర్తిగా మారాలి. **పెద్దల సోషల్ రిలేషన్స్ కంటే, పెద్దల పరువు ప్రతిష్ట కంటే, పెద్దవాళ్ళ మనోభావాల గాయపరచకుండా కాపాడటం కంటే, పిల్లల రక్షణ ముఖ్యం కావాలి. అప్పుడే పిల్లలపై లైంగిక నేరాలు తగ్గుతాయి.**
- ఈ అంశం చర్చకు వచ్చినప్పుడల్లా శిక్షలు కఠినంగా ఉండాలని, అలా చేసిన వారిని వెంటనే ఉరితీసేయాలని అధికారులు, నాయకులు ఉపన్యాసాలు ఇస్తూ ఉంటారు. కాని ఇలాంటి సంఘటనలు **పాఠశాలల్లో, కళాశాలల్లో** జరిగినప్పుడు వాటిపై దృష్టి పెట్టడం కాని, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే ప్రయత్నం చెయ్యడం కాని ఎక్కడా జరగవు. ఒక్కసారి పైన చెప్పబడిన రిపోర్ట్ ని స్టడీ చేస్తే పేరెంట్స్ కి కంప్లైంట్ చేసింది **11 శాతం** మాత్రమేనని తెలుస్తుంది. అంటే మిగిలిన పిల్లలు సొంత పేరెంట్స్ కే చెప్పుకోలేని స్థితి. పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళినవి **3 శాతం** కేసులు మాత్రమేనని తెలుస్తోంది. అంటే శిక్షలు ఎంత కఠినంగా ఉన్నా, **97 శాతం** కేసులలో పిల్లలు వేధింపులకు గురవుతూనే ఉంటారు. **మారాల్సింది చట్టాలు కాదు. మన పెంపకం**.
- ప్రస్తుతం ఉన్న చట్టాలు బలంగానే ఉన్నాయి. చాలా అడ్వాన్సడ్ గా కూడా ఉన్నాయి. ఇప్పుడు జరగాల్సింది కొత్త చట్టాల తయారీ కాదు. POCSO లాంటి చట్టాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం జరగాలి. ప్రతి పాఠశాలలోనూ పేరెంట్స్ మీటింగ్ పెట్టి, ప్రభుత్వం బాధితులకు అండగా నిలబడుతుందని, నేరస్తులను కఠినంగా శిక్షిస్తుందని, లైంగిక నేరంలో మీ పిల్లలు బాధితులు అవ్వడం సిగ్గుపడాల్సిన విషయం కాదని, సిగ్గు పడాల్సింది కేవలం నేరస్తులు మాత్రమేనని చెప్పడానికి, ప్రభుత్వమే అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. వేధింపులు జరిగిన సమయంలో ఎవరికి ఫిర్యాదు చెయ్యాలో తెలియనప్పుడు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేస్తే వారు స్పందిస్తారు అనే విషయం తెలియజేయాలి.

- సంఘం మొత్తం లో ఏర్పడ్డ ఇటువంటి టాబూని బ్రేక్ చేయడం కోసం, ఏ ఊరి ప్రజల్లో పెద్దలు పరువు ఫీలవుతారో అదే ఊరిలో, పెద్ద పెద్ద బహిరంగ సభలు పెట్టి, లైంగిక నేరాల గురించి మాట్లాడటం తప్పు కాదన్న విషయాన్ని బిగ్గరగా చెప్పాలి. ఎంత బిగ్గరగా మాట్లాడితే, ఎంత పబ్లిక్ గా మాట్లాడితే, ఎంత ఎక్కువ మందిని ఒకే చోట ఉంచి మాట్లాడితే, ఈ టాబు అంత త్వరగా బ్రేక్ అవుతుంది. బాధిత పిల్లలకు సపోర్ట్ గా నిలబడటం ఎంత ముఖ్యమో, నేరస్తుడిని expose చేయడం, అతన్ని ప్రజల ముందు నిలబెట్టి చేసిన నేరాన్ని పబ్లిక్ గా చెప్పడం కూడా అంతే అవసరం. అలా చేయడం వల్ల నేరాలు చేయడానికి మిగిలిన వారు భయపడతారు.

**పిల్లల మాటల్ని పేరెంట్స్ సీరియస్ గా తీసుకుంటారని, నేరం చేసినవారు ఎవరైనా సరే నలుగురిలో మాట్లాడటానికి పేరెంట్స్ వెనుకాడరని, సమాజం మొత్తం నేరప్రవృత్తిని వ్యతిరేకిస్తోందని అనుకున్నప్పుడు ఎవ్వరూ నేరం చేయాలి అనుకోరు. అటువంటి నిజమైన అభ్యుదయం వైపు మనమంతా అడుగులు వేయడానికి ప్రయత్నిద్దాం.**